
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 74 | శనివారం 6 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-






## స్పేస్ సిటీని సందర్శించిన
# మంత్రి లోకేశ్

**వ్యాధి నిర్ధారణ, ఇతర ఆవిష్కరణలతో కూడిన ఏటీఎంపై ఆరా**

**రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ రష్యా పర్యటన**

**అంతర్జాతీయ వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులతో వరుస సమావేశాలు**

**అమరావతి**

రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ రష్యా పర్యటన సాగుతోంది. ఇవాళ ఆయన రష్యా ప్రతిష్టాత్మక పెట్టుబడుల సదస్సులో పాల్గొనాల్సి ఉంది. అయితే ఈ సదస్సు ప్రారంభానికి కొన్ని గంటల ముందే సెయింట్ పీటర్స్‌బర్గ్ పరిసర ప్రాంతాలపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు జరిపింది. దీంతో ఆ ప్రాంతమంతటా హై-అలర్ట్ ప్రకటించారు. ఈ ఆకస్మిక దాడులతో అంతర్జాతీయ ప్రతినిధుల్లో తీవ్ర అనిశ్చితి, ఆందోళన నెలకొన్నాయి. ఆ సమయంలో మంత్రి నారా లోశ్ షెడ్యూల్ ప్రకారం పెట్టుబడిదారుల సమావేశాల్లో పాల్గొనేందుకు మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలోనే ఆయనకు ఈ దాడుల వార్త తెలిసింది. భద్రతా పరిస్థితులను సమీక్షించి, పరిస్థితిని నిశితంగా గమనించిన లోకేశ్ - మిగతా3లో

# సర్వేలు చేయిస్తున్నాం



- తప్పులు చేసిన వారిని వదిలించుకుంటాం : సీఎం చంద్రబాబు
- గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే వదిలిపెట్టం
- పార్టీకి ఓటమి లేదు, రాదు అనే స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం
- ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సీఎం సమావేశం
- కార్యకర్తలందరూ సీక్రెట్ పుస్తకాన్ని చదవాలి

**అమరావతి**

రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని, తేడాగా ఉన్నవాళ్లని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయకులకు తేల్చిచెప్పారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని, తనతో పాటు అలుపెరగకుండా పోరాడే బాధ్యత మీదేనంటూ శ్రేణులకు హితబోధచేశారు. ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదనే స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజలతో మంచిగా - మిగతా3లో



## ఎస్ఐఆర్ లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు!

- త్వరలో పలురాష్ట్రాల్లో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
- లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు అయ్యే ఛాన్స్?!



## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- 9 మంది మృతి!
- ఫిరోజ్‌పుర్‌లో ట్రక్కు-కంటైనర్ ఢీ
- 15 మందికి తీవ్ర గాయాలు
- ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించిన పోలీసులు
- కేరళలో టెంపో వ్యాన్, టిప్పర్ ఢీ
- ఇద్దరు మృతి- హరియాణాలో బస్సు ప్రమాదం



## దేశవ్యాప్తంగా వానలే వానలు

- తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ వర్షాల హెచ్చరిక
- కేరళలో నైరుతి రుతుపవనాల ప్రవేశంతో వర్షాలు
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు ఐఎండీ అలర్ట్
- ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక

## ‘మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు?’



- ప్రధాని నాయకత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- దేశంలోని ప్రతి వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని కాంగ్రెస్ ఆరోపణ
- మహిళలు, రైతులు, దళితులు, ఆదివాసీల హక్కులు దెబ్బతిన్నాయని ఖర్గే వ్యాఖ్యలు

## ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉంది

- ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఈఏసీ మీటింగ్
- దేశ ఆర్థికాభివృద్ధి వ్యూహాలపై చర్చ
- ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల వేళ
- ఆర్థిక సలహా మండలి సభ్యులతో సమావేశమైన ప్రధాని మోదీ
- మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.5 వద్ద కొనసాగుతాయి
- కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్‌లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి



## మన్యం జిల్లా పెదపెంకిలో
# అభివృద్ధి పనులు



- గోదావరి మోడల్ పుష్కర పంచాయతీ ప్రణాళికపై ఉపముఖ్యమంత్రి సమీక్ష
- గోదావరి జిల్లాల అధికారులతో వర్చువల్‌గా పవన్ సమావేశం
- ఘాట్లలో జరుగుతున్న ప్రగతి పనులపై పవన్ ఆరా
- ఈనెల 18తర్వాత మునికూడలికి వస్తానని తెలిపిన పవన్ కల్యాణ్

**అమరావతి**

గోదావరి పుష్కరాల సందర్భంగా మోడల్ పుష్కర పంచాయతీ ప్రణాళికపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి జరిగిన సమీక్షలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. మునికూడలిని గోదావరి మోడల్ పుష్కర పంచాయతీగా అభివృద్ధి చేయాలని ఇటీవల పవన్ ఆదేశించారు. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న ప్రగతి పనులపై ఆరా తీశారు. ఘాట్లకు వెళ్లేందుకు రహదారులు, భక్తులకు కల్పించే సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు వివరించారు. ఈనెల 18 తర్వాత తాను స్వయంగా మునికూడలికి వస్తానని పవన్? అన్నారు. మునికూడలిని నమూనాగా - మిగతా3లో



## కాక్రోచ్ పార్టీ భారీ నిరసన

- బొద్దింక మాస్కులతో హాజరైన యువత
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్‌లో భారీ నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్
- బొద్దింకల మాస్కులు ధరించి నిరసన తెలిపిన యువత

## అవకాశం దక్కని వారికి
# ఇతర పదవులు



- టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు వీరే
- అధికారికంగా ప్రకటించిన చంద్రబాబు
- భాష్యం రామకృష్ణ, సానా సతీశ్, చింతకాయల విజయ్ పేర్లు ఖరారు
- ముగ్గురి పేర్లనూ అధికారికంగా ప్రకటించిన అధినేత చంద్రబాబు
- సోమవారం నామినేషన్ వేయనున్న ముగ్గురు అభ్యర్థులు

**హైదరాబాద్**

తెలుగుదేశం రాజ్యసభ అభ్యర్థుల కసరత్తు కొలిక్కి వచ్చింది. భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్ పేర్లు ఖరారు చేస్తు అభ్యర్థులకు అధినేత నుంచి పిలుపు వచ్చింది. పార్టీ అధికారిక ప్రకటన జారీ చేసింది. సామాజిక సమతుల్యత అంకిత భావం, యువతకు పెద్ద పీట వేస్తూ రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక జరిగింది. చింతకాయల విజయ్ పాత్రుడు, సానా సతీష్, భాష్యం రామకృష్ణలను రాజ్యసభ అభ్యర్థులుగా అధినేత - మిగతా3లో

# అన్నదమ్ముల మధ్య ట్వీట్ వార్



**విజయవాడ :** విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆయన సోదరుడు మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మధ్య మళ్లీ ట్వీట్ వార్ మొదలైంది. దాదాపు ఏడాది విరామం తర్వాత ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా పరస్పరం విమర్శలు చేసుకుంటుండగా, వారి సన్నిహితులు కూడా పరుష వ్యాఖ్యలతో కామెంట్లు పెడుతూ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. ఎంపీ చిన్న అనుచరుల మధ్య అక్రమ సంపాదన విషయమై గొడవలు జరుగుతున్నాయని, ఓ వ్యక్తి చేతులపై యాసిడ్ తో దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ ఎంపీ నాని అనుచరుడు పెట్టిన వాట్సాప్ సందేశం తీవ్ర రచ్చకు దారితీసిందని చెబుతున్నారు. ఇదే వ్యవహారంపై జాతీయ మానవహక్కుల సంఘంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు మాజీ ఎంపీ నాని.ఎంపీ చిన్ని, మాజీ ఎంపీ నాని సొంత అన్నదమ్ములే అయినప్పటికీ, రాజకీయంగా ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందని అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు కేశినేని నాని ప్రకటించారు. కానీ, తమ్ముడు, ఎంపీ చిన్నిని టార్గెట్ చేస్తూ ఆయన సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే చేస్తున్నారని చెబుతున్నారు. అయితే ఏం అయిందో కానీ, నాని కొన్నాళ్లుగా సైలెంటు అయ్యారు. దాదాపు ఏడాది క్రితం ఎంపీ చిన్ని టార్గెట్ గా వరుస ట్వీట్ లు పెడుతూ తమ్ముడిని గుక్క తిప్పుకోనీయ కుండా చేశారని అంటున్నారు. ఇదే సమయంలో ఎంపీ చిన్ని కూడా అదే స్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ ఇద్దరి మధ్య ఫైట్ తో విజయవాడ రాజకీయం వాడివేడిగా ఉండేది ఇక ఏడాదిగా ఇద్దరి మధ్య డైలాగ్ వార్ కు విరామం వచ్చిందని అంటున్నారు. ఇదే సమయంలో ఎంపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎంపీ కేశినేని నాని అనుచరుడిపై ఎంపీ చిన్ని అనుచరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం మధ్యాహ్నం మాజీ ఎంపీ అనుచరుడి నుంచి ఎంపీ చిన్ని అనుచరుడికి వాట్సాప్ లో ఓ సందేశం వచ్చినట్లు చెబుతున్నారు. అందులో రూ.27 కోట్ల అక్రమ లావాదేవీలకు సంబంధించి ఆరోపణలు చేయడంతోపాటు ఓ వ్యక్తిపై యాసిడ్ దాడి జరిగిందని, దీనికి సంబంధించి కొందరు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఆ సందేశంలో పేర్కొన్నారు.". ఈ విషయం ఎంపీ దృష్టికి వెళ్లడంతో వాట్సాప్ లో సందేశం పంపిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొన్నాళ్లుగా సైలెంటుగా ఉన్న మాజీ ఎంపీ నాని రంగంలోకి దిగారని చెబుతున్నారు. నా చిన్ననాటి స్నేహితుడిపై తప్పుడు ఆరోపణలతో క్రిమినల్ కేసులు పెడుతున్నారని, ముందస్తు సమాచారం లేకుండా ఆయన ఇంటిలో పోలీసులు తనఖీలు చేస్తున్నారని మండిపడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును ట్యాగ్ చేస్తూ జాతీయ మానవహక్కుల కమిషన్ కు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత మరో పోస్టు చేస్తూ ఎంపీ అక్రమ సంపాదనపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో స్పందించిన ఎంపీ చిన్న ఘాటుగా స్పందించారు. 'కొందరు తమ జీవితాలను పుకార్లు సృష్టించడంలో ఇతరులను రెచ్చగొట్టడంలో ప్రతికూలతలను వ్యాప్తి చేయడంలో అవే అబద్ధాలను పదేపదే చెప్పడంలో గడిపేస్తారు. నేను నా జీవితాన్ని నిర్మాణానికి సేవ చేయడానికి ఫలితాలను అందించడానికి విజయవాడను ముందుకు నడిపించడానికి కేటాయించాలని ఎంచుకున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో ఎంపీకి మద్దతుగా ఆయన అనుచరులు సైతం భారీగా ట్వీట్ చేశారు. అటు మాజీ ఎంపీ అనుచరులు సైతం అంతే దీటుగా స్పందించడంతో గురువారం రోజంతా ఇద్దరి మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు హోరెత్తాయి.

### జిల్లా అంతా ఇంతేనా

ఏపీలో అధికార తెలుగుదేశం పార్టీకి కృష్ణాజిల్లా తలనొప్పిగా మారుతోంది. తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లా పెట్టని కోట. కానీ గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలతో టిడిపిలో ఒక రకమైన విభేదాలు కనిపిస్తున్నాయి. దానికి కారణం లేకపోలేదు. కొత్త, పాత నేతల మధ్య ఆధిపత్య పోరే కారణం. మొన్నటివరకు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని వర్సెస్ తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు అన్నట్టు నడిచింది వ్యవహారం. ఇంకోవైపు మైలవరంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వర్సెస్ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నట్టు ఉంది పరిస్థితి. మరోవైపు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని వ్యవహారం కూడా తీవ్ర దమారం రేపు తోంది. నిత్యం ఆయన సోదరుడు కేశినేని నాని సంచలన ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయితే పరిస్థితి మాత్రం తెలుగుదేశం పార్టీలో అదుపుతప్పుతోందని అర్థం అవుతోంది.తిరువూరు ఎమ్మెల్యేగా ఉన్నారు కొలికపూడి శ్రీనివాసరావు. అమరావతి ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన శ్రీనివాసరావుకు మంచి పేరు ఉండేది. విద్యావేత్త కూడా. సబ్జెక్టు పై స్పష్టమైన అవగాహన ఉంది. కానీ ఆయన దూకుడుగా ఉంటారు. చాలా ఆవేశంగా మాట్లాడతారు. ఈ అంశం పైన అయినా వేగంగా స్పందిస్తారు. ఈ క్రమంలోనే ఆయన అత్యంత వివాదాస్పదుడు అయ్యారు. సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకించడంతో టీడీపీ హై కమాండ్ ఎంపీ కేసినేని చిన్నికి తిరువూరు బాధ్యతలు అప్పగించింది. అప్పటినుంచి అక్కడ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ అన్నట్టు పరిస్థితి మారిపోయింది. కేశినేని చిన్ని పై ఎమ్మెల్యే శ్రీనివాసరావు నిత్యం సంచలన ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే తిరువూరు ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసేందుకు మాత్రం టిడిపి వెనుకడుగు వేస్తోంది.మరోవైపు మైలవరం నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీలో విభేదాలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఇక్కడ ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు. అంతకుముందు ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన వసంత కృష్ణ ప్రసాద్ దేవినేని ఉమామహేశ్వరరావు పై గెలిచారు. అయితే వసంత కృష్ణ ప్రసాద్ రాకతో దేవినేని ఉమామహేశ్వరరావు సీటు త్యాగం చేయాల్సి వచ్చింది. అయితే గెలిచిన తర్వాత వసంత కృష్ణ ప్రసాద్ వర్గం దేవినేని ఉమామహేశ్వరరావు వర్గాన్ని అణచివేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. పైగా దేవినేని ఉమామహేశ్వరరావుకు ఇప్పటివరకు నామినేటెడ్ పదవి సైతం లభించలేదు. దీంతో ఆయన వర్గంలో సైతం తీవ్ర అసంతృప్తి ఉంది. అందుకే అక్కడ తరచూ విభేదాలు తలెత్తుతున్నాయి.మరోవైపు కేశినేని సోదరులు ఇద్దరు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హీటెక్కిస్తున్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపికి గుడ్ బై చెప్పారు కేసినేని నాని. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సోదరుడు చిన్ని చేతిలో ఓడిపోయారు. అంతకుముందు రెండు ఎన్నికల్లో టిడిపి తరఫున గెలిచిన నాని పదేళ్లపాటు ఎంపీగా కొనసాగారు. అయితే టిడిపి నాయకత్వం పట్ల మంచి భావం ఉన్న స్థానిక పరిస్థితుల వల్ల ఆయన వైసీపీలోకి జంప్ చేయాల్సి వచ్చింది. అయితే ఈ పరిస్థితికి కారణం తన సోదరుడు చిన్ని అని రగిలిపోతున్నారు నాని. అందుకే టిడిపి నాయకత్వానికి దగ్గరయ్యే క్రమంలో సోదరుడు చిన్ని పై సంచలన ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే కృష్ణాజిల్లాలో జరుగుతున్న ఈ విభేదాలను చెక్ పెట్టాల్సిన అవసరం నాయకత్వంపై ఉంది. లేకుంటే మాత్రం ఇబ్బందికరమే

# జగన్ కోసం షర్మిళకు హ్యాండ్



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల చుట్టూ తిరుగుతున్న రాజ్యసభ సీటు వ్యవహారం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తాజా రాజ్యసభ అభ్యర్థుల అధికారిక జాబితాలో ఆమె పేరు లేకపోవడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి, ఆమెను కర్ణాటక లేదా ఇతర రాష్ట్రాల నుండి పెద్దల సభకు పంపుతారనే బలమైన ప్రచారం సాగింది. సాక్షాత్తూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం నడిచినప్పటికీ, చివరి నిమిషంలో ఆమెకు మొండిచేయి ఎదురుకావడం వెనుక ఢిల్లీ వేదికగా భారీ హైడ్రామా నడిచినట్లు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యూహం వల్లనే షర్మిలకు రాజ్యసభ దక్కలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. షర్మిలకు రాజ్యసభ సీటు దక్కితే పార్లమెంట్ వేదికగా ఆమె వాయిస్ మరింత బలంగా వినబడుతుంది. అదే సమయంలో రాష్ట్రంలో మరింత దూకుడుగా ఆమె పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు హోదా లభిస్తుంది. అది ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి దారితీస్తుంది.ఇది అంతిమంగా జగన్ కు నష్టం జరుగుతుంది. ఎందుంటే వైసీపీ ఓటు బ్యాంక్ అంతా.. కాంగ్రెస్ ఓటు బ్యాంకే. దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు మొదటి నుంచి కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉండేవారు. జగన్ పార్టీ పెట్టుకున్నాక ఆయన వెంట వెళ్లారు. గత ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల వల్లే వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారు. ఈ ప్రమాదం గమనించిన జగన్ .. కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేయకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మొదట్లో ఇండీ కూటమి సపోర్టులో ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఇటీవల రావెఖీ సహా ఇతర అంశాల్లో కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇస్తున్న సిగ్నల్స్ కారణంగానే షర్మిలకు రాజ్యసభ సీటు చివరి క్షణంలో మిస్ అయినట్లుగా రాజకీయవర్గాలుచెబుతున్నాయి. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమిని గద్దె దించేందుకు లేదా బిల్లుల విషయంలో అవసరమైనప్పుడు తాము ఇండియా కూటమికి మద్దతు ఇస్తామనే బలమైన సంకేతాలు పంపినట్లు ఢిల్లీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవలి కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై జగన్ చేసిన కొన్ని పరోక్ష వ్యాఖ్యలు, పార్లమెంట్‌లో గతంలో లాగా కాకుండా కొన్ని బిల్లుల విషయంలో తీసుకున్న తటస్థ వైఖరి.. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి ఆయన ఇచ్చిన శాంపిల్స్ అనే చర్చ నడుస్తోంది. షర్మిల వల్ల ఏపీలో కాంగ్రెస్‌కు వచ్చే తాత్కాలిక మైలేజ్ కంటే, జగన్ మోహన్ రెడ్డి ద్వారా జాతీయ స్థాయిలో లభించే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువని కాంగ్రెస్ అధిష్టానం లెక్కలు వేసుకున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ కేంద్రంలో అధికారం సాధించాలంటే దక్షిణాది సీట్లే కీలకం. ఉత్తరాదిలో ఆ పార్టీ తేలిపోతోంది. దక్షిణాదిలో ఇప్పటికి ఏపీ మినహా అన్నింటిలోనూ కాంగ్రెస్ లేదా మిత్రపక్షాల ప్రభుత్వాలు ఉన్నాయి. ఈ పొలిటికల్ ఈక్వేషన్స్ వల్లే కాంగ్రెస్ హైకమాండ్ షర్మిల సీటు విషయంలో వెనక్కి తగ్గిందని, ఫలితంగా ఆమెకు దక్కాల్సిన పదవి చివరి నిమిషంలో చేజారిందని భావిస్తున్నారు. వైఎస్ కుటుంబంలో మొదలైన ఆస్తి వివాదాలు, ఆరోపణలు ఇప్పుడు ఢిల్లీ పీఠాన్ని కూడా కదిలిస్తున్నాయి. తల్లి విజయమ్మతో ఆస్తి వివాదాలు, కోర్టు కేసులతో ఇబ్బందులు పడ్డ జగన్, ఈ రాజ్యసభ సీటును అడ్డుకోవడం ద్వారా చెల్లి షర్మిలకు గట్టి షాక్ ఇచ్చారని అనుకోవచ్చు. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో ఏపీ కాంగ్రెస్‌లో ఎలాంటి అంతర్గత కలహాలకు దారితీస్తాయో, షర్మిల తన తదుపరి వ్యూహాన్ని ఎలా అమలు చేస్తారో వేచి చూడాలి.

## రెండు ప్రభుత్వాల్లో తేడా లేదు...

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అంటే ఒకప్పుడు ఎమ్మెల్యేలు భయపడే వారు. ఆయన నిత్యం డేగకళ్లతో వారి పనితీరును గమనించే వారని ఒకింత కంట్రోల్ లో ఉండేవారు. కానీ 2024 ఎన్నికల్లో కొత్తవారు ఎన్నికయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చంద్రబాబు ఎదుట ఒకింత భయం నటిస్తున్నా నియోజకవర్గాల్లో వారు చేయాల్సింది చేస్తున్నారు. చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ లను అసలు లెక్క చేయడం లేదు. తమ పని తాము చేసుకుబోతున్నారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ గత ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును సంపాదించుకోవడం కోసమే ఎక్కువ దృష్టి పెట్టారు. ఇది పార్టీని నియోజకవర్గాల్లో డ్యామేజీ చేస్తుంది.జనంలోనూ గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏం లేదన్న భావన ప్రజల్లో కలుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా చేస్తుంది. అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు ఇవేమీ ఓట్లు సంపాదించి పెట్టే అవకాశాలు లేవని గుర్తించకపోవడమే అధికార పార్టీ చేస్తున్న తప్పిదం. గత ఎన్నికల్లో 164 స్థానాలు రావడంతో ఇక తమకు తిరుగులేదన్న ధీమాలో ఉన్నారు. కానీ పెరుగుతున్న ధరలు, లంచాలు, అవినీతి, అరాచకాలు ఈ ప్రభుత్వంలో కూడా ప్రజలకు స్పష్టంగా కనపడుతున్నాయి. దీంతో దెందూ దొందే అని ప్రజలు డిసైడ్ అయినట్లు కనిపిస్తుంది.

## అవకాశం దక్కని వారికి ఇతర పదవులు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ప్రకటిం చారు. ప్రతిపక్షంలో ఉండగా నాటి ప్రభుత్వం నుంచి అయ్యన్నపాత్రుడు కుటుంబం విపరీతమైన వేధింపులు ఎదుర్కొంది. 2019–24 మధ్య కాలంలో నాటి ప్రభుత్వ ఘోరాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చింతకాయల విజయ్ కీలక పాత్ర పోషించారు. కష్టపడే వారికి, కష్టకాలంలో నిలబడిన వారికి పదవులు దక్కుతాయని విజయ్ ఎంపికతో టీడీపీ అధిష్ఠానం మరోసారి నిరూపించింది. తండ్రి అయ్యన్నపాత్రుడు స్పీకరుగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, పార్టీకి విజయ్ చేసిన సేవలను గుర్తుపెట్టుకుని మరీ చంద్రబాబు రాజ్యసభకు పంపుతోన్నారు. అందరూ ఊహించినట్టుగానే సుదీర్ఘ కాలంగా పార్టీకి వెనకుండి పని చేసిన భాష్యం రామకృష్ణకు రాజ్యసభ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. తన వ్యాపార సంస్థలపై వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనేక వేధింపులకు పాల్పడినప్పటికీ రామకృష్ణ పార్టీ కోసం నిలబడ్డారని గుర్తుచేసుకున్నారు. 2019–24 మధ్య క్లిష్ట సమయంలో పార్టీలో కీలకంగా వ్యవహరించిన సానా సతీష్‌కు రాజ్యసభ సభ్యునిగా కొనసాగింపునకు అవకాశం కల్పించింది. తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ సామాజిక సమీకరణాలు, పార్టీతో ఉన్న అనుబంధాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ముగ్గురికి టీడీపీ అధినాయకత్వం అవకాశాలు ఇచ్చింది. అవకాశం దక్కని ఆశావహులకు రానున్న రోజుల్లో వేర్వేరు పదవులను కేటాయించనున్నట్టు అధిష్ఠానం వెల్లడించింది. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ పదవి లభిస్తుందని స్పష్టం చేసింది. రాజకీయంగా తెర ముందుండి పని చేసిన వారితో పాటు, పార్టీ బలోపేతానికి, పార్టీ అవసరాలకు తెర వెనుక ఉండి పని చేసిన వారికి పదవులు ఇస్తామని తాజా ఎంపికల ద్వారా తెలుగుదేశం రుజువు చేసింది.

### జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్

ఇప్పటికే జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ పేరు ఖరారైన విషయం తెలిసిందే. పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారికంగా ఖరారు చేశారు. లింగమనేనికి పార్టీతో 2015 నుంచి అనుబంధం ఉందని పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే పవన్ ఆలోచనలకు లింగమనేని ఆకర్షితులయ్యారన్నారు. నేడు(శనివారం) మధ్యాహ్నం లింగమనేని రమేశ్ నామినేషన్ వేశారు.

## సర్వేలు చేయిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఉంటూ, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, సంక్షేమం–అభివృద్ధి చేస్తూ, ప్రజలకు స్వేచ్ఛను ఇవ్వటంతో పాటు ఆత్మ విమర్శ చేసుకుంటున్నాం కాబట్టే ఓటమి రాదని ధీమా వ్యక్తం చేశారు. సర్వేలు చేయిస్తున్నాం, తప్పులు చేసిన వాళ్లను వదిలించుకుంటానని చంద్రబాబు తేల్చిచెప్పారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇంచార్జ్‌లతో కాఫీ కబుర్లు సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. కార్యకర్తలను నాయకులుగా మలిచేందుకే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలి, నాయకులుగా ఎదగాలనే సంకల్పం తీసుకోవాలని సూచించారు. డీఎస్సీ నిర్వహణపై చేస్తున్న దుష్ప్రచారానికి గట్టిగా ఇచ్చిన కౌంటర్లతో గొడ్డలి పార్టీ కంగుతిందని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తలందరూ సీక్రెట్ అనే పుస్తకాన్ని చదవాలని చంద్రబాబు సూచించారు. సంకల్పం తీసుకుని పని చేస్తే ఆ సంకల్పం నెరవేరడానికి కావాల్సిన ఎకో సిస్టం ఆటోమేటిగ్గా ఏర్పడుతుందని తెలిపారు. మంచి ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ మంచి వాళ్లే తోడవుతారు, చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని అన్నారు. పార్టీ పదవులు మొదలుకుని టిక్కెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేస్తున్నామన్నారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

### ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు రావాలి

ఓడిన స్థానంలోనే గెలిచిన లోకేశ్ మంగళగిరిలో చక్కగా పని చేస్తూ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్రంలోని ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు రావాలని సూచించారు. మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి గొడ్డలి పార్టీ చేతులెత్తేసింది, సీపీఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని పక్కన పెట్టేసిందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని గొడ్డలి పార్టీ మాట తప్పిందని గుర్తుచేశారు. ఇంతటితో ఆగకుండా వ్యవస్థలను విధ్వంసం చేసిందని మండిపడ్డారు. వాళ్లు చెప్పినవి చేయకపోగా మనం నిర్వహించిన డీఎస్సీ–2025పై బురద జల్లారని సీఎం ఆరోపించారు.

### గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే

వివేకా హత్యపై ఎలా దుష్ప్రచారం చేసి లబ్ది పొందారో, డీఎస్సీ విషయంలోనూ దుష్ప్రచారంతో లబ్దిపొందాలనుకున్నారన్న ఆయన, దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్ధాంతమని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నాం సహనం, ఓపిక అవసరమన్న చంద్రబాబు, కానీ గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే వదిలి పెట్టమని హెచ్చరించారు.

## మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులు

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని మిగతా చోట్ల పుష్కరఘాట్ల అభివృద్ధి చేయాలని సూచించారు. పది, పదహేను రోజుల్లో ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో చెప్పాలని అధికారులను అడిగారు. కారు పార్కింగ్? తదితర అంశాల గురించి చర్చించారు. పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకి గ్రామంలో అభివృద్ధి పనులపై కూడా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పెదపెంకి గ్రామంలో వందకు పైగా పైలేరియా కేసులు నమోదవటం, తరచూ ప్రజలు ప్రమాదకర జ్వరాల భారిన పడుతుండటంతో పవన్ అక్కడి సమస్యలపై దృష్టి పెట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవటమే అన్ని సమస్యలకు మూలమని అధికారులు గుర్తించారు. గ్రామంలో మురుగునీరు వెళ్లే మార్గాలు సరిగా లేకపోవటంతోపాటు, కొన్నిచోట్ల కాలువలు అక్రమణలకు గురయ్యాయి. అక్కడి ప్రజలతో మాట్లాడి అక్రమణలు తొలగించి గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నట్లు అధికారులు పవన్‌కు వివరించారు. గ్రామస్థుల నుంచి మొదట్లో ప్రతిఘటన ఎదురైనా వారిని ఎలాగోలా ఒప్పించి అక్రమణలు తొలగించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సామాజిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనులు ముందుకు తీసుకెళ్లిన జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఈ నెల 24న పెదపెంకి గ్రామానికి వచ్చి మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తానని తెలిపారు.

## స్బేర్ సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

ఈ సదస్సులో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్ (ఎస్‌పీఐఈఎఫ్) సదస్సుకు చేరుకున్నారు. తద్వారా ఆ వేదికపై అడుగుపెట్టిన ఏకైక భారతీయ ప్రతినిధిగా నిలిచారు. సదస్సు జరిగినంత సేపూ ఆయన తన ముందస్తు షెడ్యూల్‌కు ఎక్కడా బ్రేక్ పడకుండా చూసుకున్నారు. అంతర్జాతీయ వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులతో లోకేశ్ వరుస సమావేశాలు నిర్వహిస్తూ ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

స్బేర్ సిటీని సందర్శించిన లోకేశ్ అనంతరం లోకేశ్ మాస్కోలోని స్బేర్ సిటీని సందర్శించారు. ఆయనకు స్బేర్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ ఆల్బర్ట్ ఎఫిమోవ్, స్బేర్ సిటీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఎవ్జెనియ్ చులానోవ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇలియా పుల్నర్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యాధినిర్ధారణ, ఇతర ఆవిష్కరణలతో కూడిన స్బేర్ బ్యాంక్ ఏటీఎంను పరిశీలించిన లోకేశ్? పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్బేర్ సిటీ ప్రతినిధులు ఆర్అండ్‌డీ, క్వాంటం టెక్నాలజీ సెంటర్, ఏఐ ఆధారిత సేవలు, డిజిటల్ హెల్త్?కేర్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్, డిజిటల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్?పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అత్యంత విశ్వసనీయమైన ఎంటర్‌ప్రైజ్ హార్డ్‌వేర్ అప్‌టైమ్‌ను నిర్ధారించడం, అంతర్గత సాఫ్ట్‌వేర్ ఎకోసిస్టమ్‌లను అమలు చేయడం, స్థానికీకరించిన కార్పొరేట్ టెక్ ఆధునీకరణను ముందుకు నడపడంపై తాము దృష్టిసారించినట్లు వారు లోకేశ్?కు తెలిపారు. ఆటోమేటెడ్ మౌలిక సదుపాయాలు, స్మార్ట్ పరికరాల నెట్‌వర్క్‌లు, విస్తృతమైన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ గ్రిడ్‌ల అధిక–లోడ్ డిమాండ్‌లను నిర్వహించగల వినూత్న విద్యుత్ వ్యవస్థలను అమలు చేయడం తమ లక్ష్యమని వారు చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కృతమైన స్బేర్ సిటీ భవిష్యత్ టెక్నాలజీకి వారధిగా నిలుస్తుందని మంత్రి లోకేశ్? కొనియాడారు.

# జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో మాంటిస్సోరి విద్యార్థుల ప్రభంజనం

**రాప్తాడు అంకుశం న్యూస్ జూన్ 6 :** అనంతపురం జిల్లా గొల్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రాంగణంలో శనివారం జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలు (ఐఐటీ – జేఈఈ అడ్వాన్స్‌డ్) మరియు సీబీఎస్ఈ పన్నెండవ తరగతి బోర్డు పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భరత్ కరస్పాండెంట్ కృష్ణ నమీరలు పాల్గొని, జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఓ. నవ్య (అఖిల భారత ర్యాంకు 798), సురభి దత్తా (అఖిల భారత ర్యాంకు 2136), జి. రామ్ చరణ్ (అఖిల భారత ర్యాంకు 6316), పి. కీర్తి (యుసీఈఈడీ అఖిల భారత ర్యాంకు 692) లతో పాటు సీబీఎస్ఈ టాపర్స్ డి. సుజన్, ఎ. ప్రణవిక, వరుణ్ తేజ్, డి. తేజస్వినిలను, వివిధ జాతీయ విద్యాసంస్థల్లో




స్థానాలు సంపాదించిన ఎ. దీపక్ (ఐఐఐటీ), ఎస్. రిజ్వాన్ (విఐటి), సాయి శ్రీ (గీతం) లను ఘనంగా సత్కరించారు. ?ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భరత్ మాట్లాడుతూ.. 2023 నుండి కోటా కోచింగ్ ఆధారిత జేఈఈ కోడింగ్‌ను అందిస్తూ మాంటిస్సోరి సంస్థ అనంతపురంలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని, జేఈఈ, యుసీఈఈడీ, శాట్, విఐటి, ఎస్ఆర్ఎమ్, అమృత తదితర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. అనంతరం కరస్పాండెంట్ కృష్ణ నమీర మాట్లాడుతూ.. ఆరవ తరగతి నుంచే విద్యార్థులను వివిధ జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. తమ పిల్లల ఉత్తమ విజయాలకు కారకులైన సంస్థ యాజమాన్యానికి, అధ్యాపక వర్గానికి తల్లిదండ్రులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి, అకడమిక్ ఇన్చార్జ్ డాక్టర్ ఎం.కె. మధు, కో–ఆర్డినేటర్ రమణ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి.

- పక్షపాతం జాప్యం లేకుండా ఎస్సీ ఎస్టీల విచారణ.
- ఆర్డీవో వసంత బాబు, డిఎస్పి రవి బాబు.

– అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం. డివిజన్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో వసంత్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ఎస్సీ ఎస్టీ సబ్ డివిజనల్ విజిలెన్స్ కమిటీ సమావేశానికి డిఎస్పి రవిబాబు ఇన్చార్జి డిఎల్డిఓ కొండన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పోలీస్ రెవెన్యూ విభాగాల సమన్వయంతో పనిచేసి ఎస్సీ ఎస్టీ వర్గాలపై నమోదైన కేసుల్లో ఆలస్యం కాకుండా సత్వర న్యాయం అందించాలన్నారు సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు విష్పక్షపాతంగా విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు ఎఫ్ ఐ ఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేసేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ



సభ్యులకు సూచించారు. మండలం డివిజన్ స్థాయిలో ప్రతినెల క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే నిర్వహించాలన్నారు. డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ ఎస్టి అట్రాసిటీ ప్రజలకు సంబంధించి ఎలాంటి పక్షపాతం జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే నమోదైన అండర్ ట్రయల్ కేసులు వాటి పరిష్కారం కొరకు తీసుకోవలసిన చర్యలపై పోలీసులు మరియు డీవీఎంసీ సభ్యులతో సమీక్షించామన్నారు.. డివిఎంసి సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఈ మూడు నెలల కాల వ్యవధిలో 9 అట్రాసిటీ కేసులనమోదు అయ్యాయని బాధితులకు 12 లక్షల 55 వేల రూపాయలు బాధితులు అకౌంట్లో జమ అయ్యాయని సివిల్ రైట్స్ డే ప్రతినెల ప్రతి మండలంలో సక్రమంగా జరుగుతున్నాయని తెలియజేశారు. సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాలలో మొహరం పండుగ సందర్భంగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవిబాబు ఏ ఎస్ డబ్ల్యు ఓ రామ్మోహన్ ఇన్చార్జ్ డి ఎల్ డి ఓ కొండన్న ఇన్చార్జ్ ఎంపీడీవో రంగనాయకులు అన్ని మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు డివిఎంసి సభ్యులు మోహన్ రామాంజనేయులు కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ జడ్పిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఎస్ఐఆర్ - 2026 చేపడతాం..

– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్, అనంతపురం, జూన్ 06 :** జిల్లాలో ఎస్ఐఆర్ – 2026 కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ – 2026పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2002లో ఉన్న ఓటర్లు మరియు 2025 లో ఉన్న ఓటర్లు మరియు వారి పిల్లలకు సంబంధించిన మ్యాపింగ్ 68 శాతం పూర్తయిందని తెలిపారు. మ్యాపింగ్ 90 శాతంకి తక్కువ కాకుండా పూర్తి అయ్యేలా అందులో భాగంగా బిఎల్ఓలు 07.06.2026 నుంచి 14.06.2026 వరకు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలతోపాటు బిఎల్ఎలు పాల్గొని సహకరించాలని, బిఎల్ఓలతో సహకరించాలని బిఎల్ఏలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేయాలని సూచించారు.

**ఎస్ఐఆర్ షెడ్యూల్ వివరాలు :**

– ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణను చేపట్టేందుకు షెడ్యూల్ మరియు వివరణాత్మక సూచనలను భారత ఎన్నికల సంఘం జారీ చేసిందని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యాచరణలో భాగంగా 05.06.2026 నుండి 14.06.2026 వరకు తయారీ, శిక్షణ ఉ ప్రింటింగ్, 15.06.2026 నుండి 14.07.2026 వరకు బిఎల్ఓల



ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి ఎన్యుమరేషన్ ఫారాలు రెండు ఇవ్వడం జరుగుతుంది మరియు అందులో ఒక పూరించిన ఎన్యుమరేషన్ ఫారం తిరిగి తీసుకోవడం జరుగుతుందన్నారు. 14.07.2026 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, 21.07.2026 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, 21.07.2026 నుండి 20.08.2026 వరకు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను దాఖలు చేయడానికి కాలపరిమితి, 21.07.2026 నుండి 18.09.2026 వరకు నోటీసు దశ/క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం, 22.09.2026న తుది ఓటర్ల జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులు మరియు మార్గదర్శకాల ఆధారంగా చేర్పులు/సవరణలకు లోబడి ాx= నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అందరు బిఎల్ఏలను నియమించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా గుర్తింపు పొందిన రాజకీయ



పార్టీలకు ఈనెల 10వ తేదీ నుంచి 13వ తేదీలోపు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జరిగిందని, ఈ శిక్షణ కార్యక్రమాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆ నోటీసులకు తిరిగి సంబంధిత ఓటరు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, సీనియర్ అసిస్టెంట్ శ్యాముల్, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి అంజయ్య, టిడిపి ప్రతినిధి నారాయణస్వామి, వైఎస్ఆర్సిపి ప్రతినిధి అమర్నాథ్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలి, సిపిఐ (ఎం) బాలరంగయ్య, కాంగ్రెస్ ప్రతినిధి బషీర్, జనసేన పార్టీ ప్రతినిధి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ–ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్ర

## టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్–1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. చాలాకాలంగా ఖాళీగా ఉన్న ఈ ఉన్నత స్థాయి పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నియామకాలు విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్ఠం చేయడానికి దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హతలకు సంబంధించి కమిషన్ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయస్సు తప్పనిసరిగా 18 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులతో

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి!

- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి



**అంకుశశీ న్యూస్ ధర్మవరం జూన్ 6:** ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ప్రపంచ పర్యావరణ దినోత్సవం రెండవ రోజు సందర్భంగా ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ప్రిన్సిపాల్ వనిత వాణి మాట్లాడుతూ మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జీ పిలుపు మేరకు ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యాపకులు వనిత, సునీత, శాంతి, అరుణ,రామాంజన రెడ్డి, కంబాల మల్లికార్జున, ప్రభాకర్ పి. వెంకట రమణ, మునిస్వామి నాయుడు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి జన్మదిన వేడుకలు

**అంకుశం న్యూస్ గోరంట్ల జూన్ 06:** గోరంట్ల మేజర్ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, శిష్య బృందం భక్తర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి నివాసంలో ఆయనకు శాలువా , పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు భక్తర్ మాట్లాడుతూ, మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి, రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించేలా ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భక్తర్, నల్లబండ్ల శివ, ఓబుల కుమార్, అశోక్, కాలా భాష(చిచ్చా) ఆటో సోమశేఖర్ (ఏఐ క్రియేటర్) రహంతుల్లా వానవోలు శ్రీనివాసులు, మందలపల్లి మూర్తి, స్టూడియో శ్రీనాథ్, శ్రీకాంత్ దాదు. తదితరులు పాల్గొని రాజారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## వెదురుపాకలో శ్రీ విజయదుర్గా పీఠాధిపతి శ్రీ గాడ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.

**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 06:** తూర్పుగోదావరి జిల్లా వెదురుపాకలో శ్రీ విజయదుర్గా పీఠంలో శ్రీ విజయదుర్గా పీఠాధిపతి శ్రీ గాడ్ (వి.వి.సుబ్రహ్మణ్యం) స్వర్గస్తులైనారు. వారి భౌతిక కాయానికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.



## ఎమ్మెల్యే కి విగ్రహాల పిచ్చి పరాకాష్ట కు చేరింది

- మాజీఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 06:** ఎమ్మెల్యే విగ్రహాల పిచ్చి పరాకాష్ట కు చేరిందని ప్రజోపయోగకర కట్టడాలు కూల్చివేస్తూ విగ్రహ రాజకీయాలు చేస్తున్నారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి హయాంలో చిన పొలమూరు కాలనీ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి 30 శాతం కంట్రిబ్యూషన్ ఇస్తే తన తల్లిదండ్రుల పేరు మీద బస్సు షెల్టర్ నిర్మించడం జరిగిందని తెలిపారు. పేద ప్రజలు ఎండకు, వానకు ఆశ్రయం పొందే బస్టాండ్ కూల్చివేసి తన తండ్రి విగ్రహాన్ని పెట్టుకునేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. కుతుకులూరులో పులగం కుటుంబీకులు నిర్మించిన బస్ షెల్టర్ కూల్చివేసి విగ్రహం పెట్టడం జరిగిందని, రామవరం 4 రోడ్ల కూడలిలో ఉన్న రైతు భరోసా కేంద్రం (గతంలో మహిళా మండలి) భవనాన్ని సైతం కూల్చివేసి అక్కడ విగ్రహ ఏర్పాటుకు సిద్ధమవడం ఎమ్మెల్యే దుర్మార్గానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. స్వర్గీయ కొవ్వూరి బసిరెడ్డి విగ్రహాన్ని ఒక ఇంటి యజమాని తన సొంత ఇంటిపై పెట్టుకుంటే పంచాయతీ సెక్రెటరీ తో కేసు పెట్టించిన ఎమ్మెల్యే తానే స్వయంగా ప్రజా స్థలాలను ఆక్రమించి విగ్రహాలు పెట్టడం ఆయన ద్వంద్వ విధానాలకు అర్థం పడుతుందని దుయ్యబట్టారు. ప్రజా కట్టడాలు ధ్వంసం చేస్తున్న ఎమ్మెల్యేకు సరైన సమయంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.




## 8న మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం

**అంకుశం న్యూస్ ధర్మవరం, జూన్ 06:** ధర్మవరం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, పాల్గొననున్నారని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ప్రజలకు సంబంధించిన సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపింది. ప్రజలకు ఎదురవుతున్న వివిధ సమస్యలు, అభ్యర్థనలు, వినతులను స్వయంగా స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకునే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని పేర్కొంది. ధర్మవరం నియోజకవర్గ ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు లేదా ఇతర సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులతో కార్యక్రమానికి హాజరుకావచ్చని తెలిపింది. ప్రజల సమస్యల పరిష్కారంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు కొనసాగిస్తున్నారని వివరించింది. ఈ సందర్భంగా ప్రజలు అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకురావాలని మంత్రి కార్యాలయం కోరింది.



# 'కొత్తగూడెం కార్పొరేషన్‌గా మారినా తీరని ప్రజా సమస్యలు'




**పాల్వంచ :** కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలిపి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసినా కూడా పాల్వంచ పట్టణంలో తాగు నీటి కష్టాలు తీరలేదని, అనేక డివిజన్లలో కనీసం రెండు రోజులకు ఒకసారి కూడా తాగేందుకు నీళ్లు రాని పరిస్థితి నెలకొందని, అంతేకాకుండా ఇచ్చే రెండు రోజులకోసారి కూడా సురక్షితమైన తాగునీరు అందించడంలో అధికారులు పూర్తి విపలమయ్యారని, కొన్ని ప్రాంతాల్లో డ్రైన్లలో నీరు లీకేజీల వల్ల మురుగునీరు కలిసి కలుషిత నీరు సరఫరా జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కిలారు నాగేశ్వర్‌రావు విమర్శించారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మురుగు నీరు అంతా రోడ్లమీదే ప్రవహిస్తుందన్నారు. మురుగు కాల్వలను శుభ్రం చేయకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికే మురుగునీరంతా రోడ్లపైకి చేరుతోందని తెలిపారు. దీనివల్ల దోమల ఉధృతి పెరిగి, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. అలాగే అనేక డివిజన్లలో వీధిలైట్లు కూడా వెలగని దుస్థితి నెలకొందన్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు పెరుగుతున్నాయన్నారు. రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. పట్టణంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్న పిల్లలపై, వాహనదారులపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లాలంటేనే జనం ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోందని తెలిపారు. చాలా డివిజన్లలో ప్రధాన రహదారులే కాకుండా, కాలనీల్లోని అంతర్గత రోడ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు చెప్పారు. కొత్త రోడ్ల నిర్మాణం దేవుడెరుగు, కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయడం లేదని విమర్శించారు. రోడ్లపై గుంతలతో కాలనీవాసులు నరకం చూస్తున్నారని, నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే పాల్వంచ బస్టాండ్ ఏరియాలో అపరిశుభ్రత సీజన్లలకు అతీతంగా నిత్యం కనిపిస్తుందనే అక్కడ చెట్ల పైన గుంపులుగా గబ్బిలలు వేలాడుతూ, కంపు వాసనతో వాటి అరుపులతో అనేక ఇబ్బందులు కలుగుతున్నట్లు తెలిపారు. వీటి వల్ల అనేక వైరస్ లు సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రధాన రహదారులపై మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్లకోసం తవ్విన కాల్వలను పుడ్చడంలో, డ్రైనేజీల కోసం తవ్విన పనుల్లో జాప్యం వల్ల నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల వద్ద నుండి పన్నుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ, సౌకర్యాల కల్పనలో లేదని, ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ సమస్యలపై కార్పొరేషన్ చైర్మన్, కమిషనర్, సిబ్బంది స్పందించాలని, లేనిపక్షంలో కార్పొరేషన్ పాలనపై నిత్యం పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాల్వ ప్రకాశరావు, దాసరి నాగేశ్వరావు, ఆర్కే పాల్గొన్నారు.

# పిల్లల్లో నైపుణ్యాల పెంపే లక్ష్యం

## టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్

### చెర్లగౌరారం గ్రామంలో ఘనంగా 'బాల పంచాయతీ' కార్యక్రమం




**నల్లగొండ :** పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచన, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా 'బాల పంచాయతీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్ తెలిపారు. శనివారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశాను సారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఆహ్టు) బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాల పంచాయతీ' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామస్థాయి నుండి పిల్లలకు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించడం, వారి అభిప్రాయాలను వినడం, గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరిచారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, బాలల భద్రత, విద్యా ప్రమాణాలు, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై బాలలు చర్చించారు. బాలలతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు, అవగాహన కార్యక్రమాలు, ప్రశ్నోత్తర సమావేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అభిలాషా బిష్త్ మాట్లాడుతూ పిల్లల హక్కులు, వారి భవిష్యత్ నిర్మాణం సమాజానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, ప్రతి తల్లి తండ్రి పిల్లలకు సమయం కేటాయిస్తూ వారి ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తే భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో మార్పు తీసుకురావాలని సూచించారు. అలాగే చిన్నారులు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని, సమాజంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "పిల్లలే మన భవిష్యత్, వారికి సమయం ఇవ్వండి, వారి ఆలోచనలను వినండి, ప్రోత్సహించండి" అని ఆమె పేర్కొన్నారు. కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే పిల్లలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలమన్నారు. విద్యతో పాటు పిల్లల్లో సామాజిక అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. బాలలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, మానసిక అభివృద్ధి కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో బాలల సమస్యలు, రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యంగిస్థాన్ ఎన్జీఓ, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, సురక్షిత బాల్యం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బాలల సాధికారత, సంక్షేమం కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎంపీడీఓ వేద రక్షిత, సీఐలు ఆదిరెడ్డి, రాము, కరుణాకర్, ఎస్.ఐ అంజలి, రాజీవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, డీఈఓ సుశీందర్ రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ కృష్ణయ్య, చెర్లగౌరారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకు..

## ఇంటిని వయో వృద్ధులకే అప్పగించిన కలెక్టర్



**మిర్యాలగూడ, జూన్ 06 :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఇంజం చంద్రకళ భర్త రమణారెడ్డి(70) వయోవృద్ధులు. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉంది. వారి విద్యాభ్యాసం, పెళ్లిళ్లు వంటి బాధ్యతలు అన్ని నిర్వర్తించడం జరిగింది. వీరికి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఇంజంవారిగూడెంలో వ్యవసాయ భూమి, మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఓ ఇల్లు కలదు. వీరి పేరు మీద ఉన్నటువంటి ఇంటిలో కుమారుడు గత ఐదేండ్లుగా నివాసం ఉంటూ తల్లిదండ్రులను రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. పక్షవాతం, మోకాళ్ల ఆపరేషన్, ఇతర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న వయోవృద్ధులు ఆర్డీఓ ట్రిబ్యునల్ అలాగే అప్పిలేట్ ట్రిబ్యునల్, సీనియర్ సిటిజెన్స్ చట్టాన్ని ఆశ్రయించడంతో వయోవృద్ధుల చట్టం 2007ను అనుసరించి జిల్లా కలెక్టర్ గత నెల 15వ తేదీన సదరు ఆస్తిని వారికి స్వాధీనపరచాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను అమలు పరచాల్సిందిగా ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి వివిధ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో జరపాలని గత 23వ తేదీ ఉత్తర్వులు ఇవ్వడంతో ఉత్తర్వుల అమలులో భాగంగా మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, స్థానిక సీఐ నాగభూషణం, తాసీల్దార్ సిబ్బంది, రెవెన్యూ, మహిళా శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ అందరు కలిసి ఆ వయో వృద్ధులను శనివారం వారి ఇంటిలోకి చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సైదులు, అనిల్ కుమార్, గోపమ్మ, మున్సిపల్ సిబ్బంది సాజిద్, సాంబయ్య, రెవెన్యూ శాఖ నుండి రాజు, ఆర్ఐ, సిడిపిఓ కార్యాలయం నుండి రాములు గారు నాగిరెడ్డి నవీన్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 'తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి'



**తుంగతుర్తి, జూన్ 06 :** అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ తుంగతుర్తి మండల మాజీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా రైతులు ధాన్యాన్ని తెచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తడిసిపోయిందన్నారు. అందుకే అబద్ధాల రైతు వ్యతిరేఖ ప్రభుత్వానికి తగిన శాస్తి చేసేందుకు అవకాశం కోసం రైతులు, ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు యాకూనాయక్, భాస్కర్, వీరన్న, కొండగడుపుల వెంకటేష్, నల్లబెల్లి వెంకటేష్, లింగయ్య పాల్గొన్నారు.

## తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**హైదరాబాద్ :** తెలంగాణలోని పలు జిల్లాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన కారణంగా అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో రహదారులపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో సాధారణ జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, కరీంనగర్ పట్టణం, హుజూరాబాద్, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో పాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల రోడ్లు వాగులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

## సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్ల

### బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్

**ఖమ్మం :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారుసింగరేణిలోని పలు స్టాక్‌యార్డులలో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు.ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ మంత్రులకు మధ్య లోపాయికారీ సంబంధాలు ఉన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ స్కామ్‌ను బయటపెట్టకుండా ఉండేందుకే తమ పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## కరీంనగర్ ఎస్ఈ కార్యాలయం ఎదుట పెన్షనర్ల నిరసన




**ముకరంపుర :** మే నెలకు సంబంధించిన పెన్షన్ ఇంత వరకు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ విద్యుత్ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థ పెన్షనర్లు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కరోనా సమయంలోనూ సకాలంలో పెన్షన్ చెల్లించినా, ప్రస్తుతం మాత్రం జూన్ 6 వ తేదీ వరకు కూడా పెన్షన్ చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని పలువురు పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ పరిధిలో అన్ని క్యాడర్లకు చెందిన 2వేల మంది పెన్షనర్లు ఉన్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ చెల్లింపుల కోసం జెన్కో లో ప్రత్యేకంగా ట్రస్ట్ ఉందని, ప్రతినెలా ఇదే ట్రస్ట్ ద్వారా తమకు పెన్షన్ విడుదల అవుతుందని తెలిపారు. కొద్ది రోజుల క్రితం రైతు డిస్కం ఏర్పాటుపై ఈఆర్సీ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పలువురు విద్యుత్ విశ్రాంత ఉద్యోగులు రైతు డిస్కం ఏర్పాటుపై వ్యతిరేకంగా అభిప్రాయాలు తెలియజేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. వినియోగదారుల ప్రయోజనాలు, సంస్థ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకునే రిటైర్డ్ ఉద్యోగులు తమ అభిప్రాయాలు తెలియజేశారే తప్ప తాము ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. ఇప్పటి కైనా వెంటనే పెన్షన్ ను ఒకటవ తేదీనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియాపై దృష్టి తగ్గించాలి..

### చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్‌చారి




**చిగురుమామిడి, జూన్ 6:** యువత విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలని చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్ చారి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, రామంచ, గునుకులపల్లి, ముదిమాణిక్యం, ఓగులాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు శనివారం గ్రామ సర్పంచ్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత, గ్రామస్తులు గ్రామాభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. మురికి కాలువలు, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు, నీటిని పొదుపుగా వాడుకోవడం, మొక్కలు నాటడం మొదలు కార్యక్రమాలను చేపట్టాలని సిబ్బందికి గ్రామస్తులకు సూచించారు. ఈ గ్రామ సభలలో సర్పంచులు సాంబారి భారతమ్మ కొమురయ్య, ఒంటెల కిషన్ రెడ్డి, గునుకుల మధుసూదన్ రెడ్డి,బోయిని రమేష్, గడ్డం రమాదేవి, ఎంపీఓ బత్తిని కిరణ్ కుమార్, ఏఈ లు నిరంజన్ రెడ్డి, జ్ఞానేశ్వరి, లక్ పతి, ఇందుర్తి క్లస్టర్ పశువైద్యాధికారి సాంబరావు, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, శ్రీలక్ష్మి, అరుణ్, నరేష్, సుమంత్, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.